క్లుప్తంగా

దుర్గం అభివృద్ధికి సహకరించండి



ముఖ్యమంత్రి కార్యదర్శికి పెండింగ్ పనుల నివేదికను అందజేస్తున్న కాపు భారతి

రాయదుర్గం: నియోజక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కంకణబద్ధులై నిలిచారని, సకాలంలో నిధులు సమకూర్చేలా సహాయ సహకారాలు అందజేయాలని సీఎం సహాయ కార్యదర్శి కె.ధనుంజయరెడ్డి (ఐఏఏస్)కి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సతీమణి రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తాడేపల్లిలోని సీఎంఓ కార్యాలయంలో ఆయనను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి పనులపై కార్యదర్శితో చర్చించారు. అనంతరం ఆ విషయాలను సాక్షికి తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కుటుంబ సమేతంగా కలసిన సందర్భంలో నిధుల విషయంపై విప్ కాపు చర్చించారన్నారు. ఆయన ఆదేశాల మేరకు పెండింగ్ పనులు, పెండింగ్ బిల్లులపై నివేదిక అందజేశామన్నారు. త్వరలో తమ సమస్యకు పరిష్కారం లభించేలా చూడాలని సీఎం కార్యదర్శికి విజ్ఞప్తిచేశామన్నారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. నియోజకవర్గంలో మరిన్ని తారు రోడ్ల నిర్మాణాలకు ఉత్తర్వులు లభించాయని, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



రన్నింగ్ లో పాల్గొన్న క్రీడాకారులు

కళ్యాణదుర్గం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ లక్ష్మణ్‌రావు అన్నారు. స్థానిక కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో రూరల్ గర్ల్స్'అథ్లెటిక్స్ జరిగాయి. ఈ సందర్భంగా ఆర్డీటీ ఏటీఎల్ మీనాక్షి, క్రీడా సమన్వయకర్త ఓబిలేశు, దాదా, రామాంజినేయులు, సురేంద్ర హాజరై క్రీడల వల్ల ఉపయోగాలను వివరించారు. అనంతరం విద్యార్థినులకు పరుగుపందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్‌పై పోటీలు నిర్వహించారు ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ నీటి కుళాయి



మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ

విడపనకల్లు: ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేయడమే జలజీవన్ మిషన్(జేజేఎం) పథకం లక్ష్యమని ఎంపీపీ కరణం పుష్పావతి అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో జేజేఎంకు సంబంధించి ఎంపీపీ అధ్యక్షతన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. జేజేఎం పథకం కింద ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్ ఇవ్వడం కోసం మండలంలోని 19 గ్రామాలకు రు.17.56 కోట్ల నిధులు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ వివరించారు. పథకానికి సంబంధించి ప్రతి పంచాయతీలో సర్పంచు, కార్యదర్శి పేరుతో బ్యాంకు అకౌంటును ఓపెన్ చేసుకోవాలన్నారు. ఈ పథకాన్ని 2024 మార్చి 31లోపు పూర్తి చేయాలన్నారు. జెడ్పీటీసీ హనుమంతు, ఎంపీడీఓ శ్రీనివాసులు ఈఓఆర్డీ సత్యబాబు, సర్పంచులు,ఎంపీటీసీలు, సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య

కళ్యాణదుర్గం రూరల్: అప్పులబాధ తాళలేక రైతు జయప్ప(30) మంగళవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు. మండలంలోని మానిరేవు గ్రామానికి చెందిన జయప్ప ఐదెకరాల్లో వ్యవసాయం చేసుకుంటు కుంటుబాన్ని పోషిస్తున్నాడు. అయితే వ్యవసాయం కోసం అప్పులు ఎక్కువై మనస్తాపంతో పొలంలో వేపచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడికి భార్య శిరిష, ఇద్దరు కుమారులున్నారు. రూరల్ ఎస్ఐ సుధాకర్ కేసు దర్యాప్తు చేపట్టారు.

'సురక్ష'తో అర్హులందరికీ న్యాయం

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



రాయదుర్గంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: పేదల తలరాత మార్చాలన్నదే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని, అందుకే జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 5, 6వ వార్డు సచివాలయాలు, గుమ్మఘట్ట మండలం గోనబావిలో నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, జెడ్పీటీసీ పీఎస్ మహేష్, ఎంపీపీ భవాని, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులతో కలసి విప్ మాట్లాడారు.. పెత్తందార్ల వ్యవస్థకు సమానంగా అన్నీ రంగాల్లోనూ పేదలు కూడా ఎదగాలన్న లక్ష్యంతోనే పాలన వ్యవస్థలో సీఎం జగన్ సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అధికారం చేపట్టిన నాలుగేళ్లకే 99.8 శాతం హామీలు నెరవేర్చిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. జనగన్న సురక్ష కార్యక్రమం ద్వారా వంద శాతం అర్హులకు న్యాయం చేకూరిందన్నారు. టీడీపీ నాయకుల మోసపూరిత వాగ్దానాలు నమ్మి.. తినేకూటిలో మట్టి వేసుకోవద్దన్నారు.

బాబు, కరువు కవలలు

టీడీపీ అధినేత చంద్రబాబు, కరువు ఇద్దరు కవల్లాంటివరని విప్ కాపు విమర్శించారు. ఆయన హయాంలో జిల్లా మొత్తం కరువు మండలాలుగా ప్రకటించిన పరిస్థితిని చూశామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయిన అనంతరం ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలోనే ఒక్క కరువు మండలం కూడా ప్రకటించలేదన్నారు. చంద్రబాబు ఉంటే దేవుడు కూడా సహకరించే పరిస్థితి లేదన్నారు. జగన్ హయాంలో సమృద్ధిగా వర్షాలకు కురుస్తున్నాయన్నారు. అలాగే టీడీపీ అధికారంలో ఉండే సమయాన రాయదుర్గం ప్రజల పుణ్యానా ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన కాలవ శ్రీనివాసులు పేదల సంక్షేమాన్ని పక్కన పెట్టి కంత్రీ వ్యవహారాలకే పెద్దపీట వేశాడని విప్ కాపు ధ్వజమెత్తారు. ఈ మాట తాము అనడం లేదని ఆయన మానస పుత్రికగా చెప్పుకునే 'ఈనాడు' లో మంత్రి ఇలాకాలో కంత్రీల కులాసా అంటూ పెద్ద అక్షరాలతో అచ్చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన డబ్బా సెల్ఫీలను ప్రజలు నమ్మరన్నారు. మంచిచేసే వలంటీర్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసే ఈ దుర్మార్గులను ప్రజలే తిరగబడి ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కిశోర్, టీపీఓ మారుతి, అకౌంటేడ్ ఈశ్వర్, ఆర్ఐ జీవన్, గుమ్మఘట్ట ఎంపీడీఓ నరసింహమూర్తి, డీటీ రఘు, కౌన్సిలర్లు చెన్నవీర, శివపుత్ర, పొరాళ్ల గోవిందరాజులు, ఏటూరి అనిత, అరవ రేఖ, కొంతెం దేవరాజు, శ్రీనివాసరెడ్డి, కో-ఆప్షన్ నజీర్, ఇన్‌చార్జులు దివాకర్, గోల్డ్ ఇస్మాయిల్, అరవ శివప్ప, గంగాధర, గోనబావి ఎంపీటీసీ వడ్డే గోవిందు, పార్టీ సీనియర్ నాయకుడు పాటిల్ ప్రతాప్ రెడ్డి, కురుబ రామాంజనేయులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మరింత చేరువగా సేవలు

ఉరవకొండ: ప్రభుత్వ పథకాలు, సేవలను ప్రజలకు మరింత చేరువుగా తీసుకెళ్లేదుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని,అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ సూచించారు. మంగళవారం ఉరవకొండ సచివాలయం-5 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ వరలక్ష్మి, ఈఓఆర్డీ చంద్రమౌళి, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడే బసవరాజు, ఎంపీటీసీ మంజుల, వార్డు సభ్యురాలు నీలూరి రత్న, కోఆప్షన్ సభ్యులు సలీం, జేసీఎస్ పట్టణ కన్వీనర్ ఆసీఫ్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని చోళసముద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణం, తహసీల్దార్ శేషారెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వెంకటనారాయణ, నాయకులు గంగాధర్, పెన్నోబులేసు,లోకనాథ్ స్వామి పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని పీసీ.ప్యాపిలి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కమలపాడు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంపీపీ రమావత్‌దేవి, సర్పంచు వి.జ్యోతిభాయి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి ,సుంకమ్మ, ఎంఎల్‌ఓ తేజేశ్వర రెడ్డి, ఉపసర్పంచు బాట పెద్దలక్ష్మి, మాజీ సర్పంచు ఎర్రిస్వామి, ఎస్టీసెల్ అధ్యక్షు డు చంద్రానాయక్, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు కిష్టప్ప, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రమేష్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు ప్యాపిలి వీరా, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ అర్చన, మున్సిపాలిటి మేనేజర్ అశ్వత్త నారాయణ, ఆర్ఐ సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని ఎరడికెర గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ దాసా నాయక్, తహసీల్దార్ బాలకిషన్, సర్పంచ్ అంజినమ్ , వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బసవరాజు, పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ మంజునాథ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివన్న, మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, జెసీఎస్ కన్వీనర్ తిమ్మరాజు, నాయకులు పోస్టు రామక్రిష్ణ, శ్రీనాథరెడ్డి, ఈఓఆర్డీ రఘురామారావు , డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

డి హీరేహాళ్(రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలోని కాదలూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, పార్టీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్ స్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచ్ లీలావ, తహసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ బలరాం, సీనియర్ నాయకుడు హనుమంతరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



వజ్రకరూరు: పీసీ ప్యాపిలిలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గం రూరల్: మండలంలోని రాతిబావివంక(బొందనకల్లు)లో బుధవారం ఉదయం 6.30 గంటలకు, గ్రామదట్ల గ్రామంలో మధ్యాహ్నం 3.30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండయ్య మంగళవారం తెలిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు హాజరు కావాలన్నారు.

మొహర్రం ప్రశాంతంగా జరుపుకోవాలి

కళ్యాణదుర్గం రూరల్: మొహర్రం పండుగ నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని కళ్యాణదుర్గం డీఎస్పీ సూచించారు. పట్టణంలోని డీఎస్పీ కార్యలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే మొహర్రం వేడుకల్లో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకండా వేడుకలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బొమ్మనహాళ్: మొహర్రం ప్రశాంతగా జరుపుకోవాలని, గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ శివ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎస్ఐ పర్యటించారు. ఎస్ఐ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నిర్వహించుకునే మొహర్రం పండుగను ప్రశాతంగా జరుపుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.

విద్యుత్ షాక్‌తో గొర్రెల మృతి

బ్రహ్మసముద్రం: మండలంలోని పాలవెంకటాపురం గ్రామానికి చెందిన ఉప్పర తిమ్మరాజుకు చెందిన నాలుగు గొర్రెలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామ శివారులో 11 కేవీ విద్యుత్ స్తంభానికి కరెంట్ సరఫరా కావడంతో గొర్రెలు మృతి చెందాయని బాధితుడు వాపోయాడు. సుమారు 50 వేలు నష్టం వాటిల్లిందన్నాడు.

మణిపూర్ ఘటనపై శాంతిర్యాలీ



ఉరవకొండ: సీఐ హరినాథ్‌కు వినతి పత్రం అందిస్తున్న క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఉరవకొండ: సభ్య సమాజం తలదించుకొనేలా మణిపూర్‌లో జరిగిన సంఘటనలు ఖండిస్తూ మంగళవారం ఉరవకొండ నియోజకవర్గంలోని క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ చేపట్టారు. ర్యాలీకి ఆర్ఎంఎం, ఐఎంఎం మైనార్టీ సంఘాలు మద్దతు పలికాయి. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరోగ్యనాథన్, ఉపాధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి సుబ్రమణ్యం, ఆర్ఎంఎం అధ్యక్షుడు రహంతుల్లా మాట్లాడుతూ కేంద్రం స్పందించి మణిపూర్‌లో దాడులు నివారించాలన్నారు. అనంతరం అర్బన్ సీఐ హరినాథ్‌కు పాస్టర్లు, మైనార్టీలు వినతి పత్రం అందించారు.

రాయదుర్గంటౌన్: మణిపూర్ మారణహోమం ముమ్మాటికి ప్రధానమంత్రి మోదీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ వైఫల్యమని సీపీఐ పేర్కొంది. మణిపూర్ దాడులను అరికట్టాలని మంగళవారం పట్టణంలోని వినాయక సర్కిల్‌లో సీపీఐ నాయకులు, కార్యకర్తల నిరసన చేపట్టారు. సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి కొ్ట్రేష్, సహాయ కార్యదర్శి గురుస్వామి మాట్లాడుతూ ప్రధాన మోదీ, ఆ రాష్ట్ర సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ కార్యకర్తలు నరసింహులు, తిప్పేస్వామి, దుర్గన్న, నాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన

విడపనకల్లు: డెంగీ నివారణపై మండలంలోని పెద్ద కొట్టాలపల్లి, పాల్తూరు పీహెచ్‌సీ పరిధిలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరినాథ్‌రెడ్డి, డాక్టర్ అరుణకుమారి, మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం పెద్ద కొట్టాలపల్లిలో హెల్త్ సూపర్ వైజర్‌గా పనిచేస్తూ వజ్రకరూర్ పీహెచ్‌సీకి బదిలీపై వెళ్ళిన నాగశంకర్‌కు వైద్య సిబ్బంది వీడ్కోలు సభ ఏర్పాటు చేసి సత్కరించారు.అంతకముందు మలేరియా మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను వైద్య సిబ్బంది విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ తిరుపాల్‌నాయక్, సూపర్‌వైజర్లు కుతుబుద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

29న స్త్రీల ఆధ్యాత్మిక సదస్సు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కేఎస్ క్రైస్ట్ చర్చిలో ఈ నెల 29న కేఎస్‌సీసీ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్త్రీల ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించనున్నట్లు చర్చి పాస్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సదస్సు పోస్టర్లను చర్చిలో చర్చి అభివృద్ధి కమిటీ మహిళలతో కలసి విడుదల చేశారు.

మొక్కజొన్న పంట ధ్వంసం

బెళుగుప్ప: రమనేపల్లి సమీపంలో రైతు ధనుంజయ సాగుచేసిన మొక్కజొన్న పంటను సోమవారం రాత్రి మొలక దశలోనే అడవి పందులు ధ్వంసం చేశాయి. బాధిత రైతు వివరాల మేరకు.. నాలుగు ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న పంటను అడవి పందులు ధ్వంసం చేయడంతో రూ.1.5 లక్షల వరకూ నష్టం వాటిల్లిందని వాపోయాడు. న్యాయం చేయాలని అధికారులకు రైతు ఫిర్యాదు చేశాడు.

పేదలందరికీ పథకాలందించడమే ధ్యేయం



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు: పేదలందరికీ సంక్షేమ పథకాలందించడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరో మారు జగనన్నను సీఎం చేసుకోవాలన్నారు. మండలంలోని పుల్లంపల్లి, గోపులాపురం గ్రామాల్లో మంగళవారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం జరిగింది. స్థానిక నాయకులు పుల్లంపల్లి పెద్దిరెడ్డి, మల్లికార్జున, కె.హనుమంతరెడ్డితో కలసి విప్ ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లన్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. విప్ మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలందిస్తుండంతో చంద్రబాబుతోపాటు టీడీపీ నాయకులకు కడుపులో మంటపడుతోందన్నారు. పేదలకు మంచి చేస్తే వారు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలు భూస్థాపితం కావడం ఖాయమన్నారు. పప్పునాయుడు పాదయాత్రలు చేసినా, జనసేన అధ్యక్షుడు లోకేష్ వారాహి యాత్ర చేసినా... తప్పునాయుడు ఎన్ని మేనిఫెస్టోలు విడుదల చేసినా ప్రజలెవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అలాగే గోపులాపురం గ్రామ శివారులో కొత్తగా వేసిన బోరులో నీరు పుష్కలంగా పడటంతో సర్పంచు ప్రకాష్‌చౌదరి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు క్రిష్టారెడ్డిలతో కలసి విప్ స్విచాన్‌చేసి నీటి సరఫరా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, సర్పంచులు బోయ రవి, ఫణీంద్రగౌడ్, నాయకులు బోయ నాగరాజు, బషీర్, రవిప్రకాష్‌రెడ్డి, రవిచంద్ర, ఎస్.వన్నూరప్ప, కుళ్లాయి, గోవిందరాజులు, హనుమంతరావు, చిన్న సర్మస్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొలువుదీరిన పీర్లు

కణేకల్లు: మండలంలో లాలుస్వామి పీర్లదేవుని ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు లాలుస్వామి పీర్లను దర్శించుకుని చక్కెర చదివించారు. బుధవారం చిన్న సరిగెత్తు, 28వ తేది పెద్ద సరిగెత్తు, 29వ తేది జలధి నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి తెలిపారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని కటికెల స్వామి ఆలయంలో పీర్లు కొలువుదీరాయి. నిర్వాహకుడు పట్టా ఖాజాపీరా మాట్లాడుతూ 29వ తేదీ జలధి నిర్వహిస్తామన్నారు. అలాగే ఇమామ్‌ఖాసీం ఆలయంలో పెద్ద ఇమాం కాసీం, చిన్న ఇమాం కాసీం తదితర పీర్లు కొలువుతీరాయి.

ఎన్‌సీసీ శిక్షణతో ఉజ్వల భవిష్యత్



క్యాడెట్ల ఫైరింగ్‌ను పరిశీలిస్తున్న గ్రూప్ కమాండర్ కల్నల్ రమేష్

కూడేరు: ఎన్‌సీసీలో శిక్షణ పొందితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కర్నూలుకు చెందిన ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ రమేష్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద ఎన్‌సీసీ నగర్‌లో జరుగుతున్న ఆరో ఆంధ్రా బెటాలియన్ సీఏటీసీ-3వ శిక్షణ తరగతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎన్‌సీసీ అధికారులు, క్యాడెట్లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్యాడెట్లకు ఏర్పాటు చేసిన గదులు, వంటశాల, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.మ్యాప్ రీడింగ్, ఫైరింగ్, ఆప్టికల్‌పై క్యాడెట్లకు ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. అలాగేక్యాడెట్లతో సమావేశమయ్యారు. ఎన్‌సీసీ శిక్షణ ద్వారా పొందే ఏబీసీ సర్టిఫికెట్లతో ఉన్నత విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ సదుపాయం ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్యాంప్ కమాండ్ కల్నల్ సందీప్ ముంద్రా, సుబేదార్ మేజర్ సుఖ్‌దేవ్ సింగ్, అధికారులు రాకేష్, కర్నూల్, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన 350 మంది క్యాడెట్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న అంబేడ్కర్ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్ మొదటి సంవత్సరంలో సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ఎంపీసీ 1 (ఓసీ), బైపీసీ - 2(ఎస్టీ) సీటుట్ల ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. పదో తరగతిలో 360 మార్కులు పైన సాధించిన విద్యార్థినులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు జూలై 26 సాయంత్రం 4 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామని ఆమె తెలిపారు.

అందుబాటులో వైద్య సేవలు

కంబదూరు: ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామాల్లో ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ గురుప్రసాద్ అన్నారు. మండలంలోని తిప్పేపల్లిలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. రోగులెవ్వరూ వైద్య పరీక్షల కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, నిత్యం ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా టెంకాయల విక్రయ వేలం

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు ఆంజినేయస్వామి ఆలయంలో దేవదాయశాఖ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ రాణి, ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం టెంకాయల విక్రయానికి వేలం నిర్వహించారు. వేలంలో ఏడుగురు పాల్గొన్నారు. గాజుల కాంతారాజు అనే వ్యక్తి రూ.6.20 లక్షలకు పాడి టెంకాయల విక్రయం సొంతం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది రూ.3.50 లక్షలకు రాగా ఈసారి రూ.6.20 లక్షలకు పోవడంతో రూ.2.70 లక్షల ఆదాయం పెరిగినట్లు ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నీటి సమస్యకు పరిష్కారం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 22వ వార్డులో ఇక నుంచి నీటి ఇబ్బందులు తీరనున్నాయి. తరుచూ నీటి ఇక్కట్లకు గురవుతున్న ప్రజల సమస్యలను కౌన్సిలర్ పెద్ద వన్నూరుస్వామి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మొలకాల్మూరు రోడ్డు సున్నపుబట్టీల వద్ద రూ.3.40 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో ఇటీవల విప్ చేతుల మీదుగా బోరు వేయగా సమృద్ధిగా నీరు లభించాయి. తాజాగా మంగళవారం కాలనీ మహిళలతో కలిసి కౌన్సిలర్ గంగపూజ చేసి నీటిని వార్డు ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. నీటి సమస్యకు పరిష్కారం చూపిన విప్‌తో పాటు కౌన్సిలర్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యావంతులుగా తీర్చదిద్దండి

కూడేరు: పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బోధన ఉండాలని మండల విద్యాధికారులు చంద్రశేఖర్, సాయికృష్ణ సూచించారు. మంగళవారం కూడేరు, కరుట్లపల్లి, జల్లిపల్లి హైస్కూల్స్‌లో కాంప్లెక్స్ స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమాలను విద్యాధికారులు తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేసి అన్ని సదుపాయాలను కల్పిస్తోందన్నారు. ప్రైవేటుకు దీటుగా విద్యా బోధన ఉండాలన్నారు. పిల్లల్లో విద్యా సామర్థ్యాన్ని పెంపొందించడానికి అనసరించాల్సిన మెలకువలను వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధించాలని ఎంఈఓ ఎర్రిస్వామి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కేవీ జెడ్పీ ఉన్నత పాఠశాల, రాగులపాడుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 తిమ్మప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు పరిశీలన పక్కాగా చేపట్టండి

కూడేరు: ఇంటింటా ఓటరు వెరిఫికేషన్‌ను పక్కాగా చేపట్టాలని తహసీల్దార్ శేషారెడ్డి ఆదేశించారు. మండలంలో రెండు రోజుల నుంచి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతోంది. మంగళవారం చోళసముద్రంలో జరుగుతున్న వెరిఫికేషన్ కార్యక్రమాన్ని తహసీల్దార్ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు ఉండి మరిణించిన లేదా గ్రామం వదిలి వెళ్లిన వారి పేర్లను తొలగించాలని సూచించారు.

ఏపీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా నజీర్

ఉరవకొండ: విడపనకల్లు మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడిగా బళ్లారి నజీర్ అహ్మద్ నియమితులయ్యారు. మంగళవారం ఉరవకొండలోని ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో విడపనకల్లు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులు ఏపీటీఎఫ్ జిల్లా అసోసియేట్ కార్యదర్శి హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే భాస్కర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బళ్లారి నజీర్ అహ్మద్, గౌరవాధ్యక్షుడిగా నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శిగా నరసింహులు, సహాధ్యక్షులుగా బాలముద్దన్న, నాగరాజ, కార్యదర్శులుగా మల్లేష్, భాస్కర్, జిల్లా కౌన్సిలర్లుగా శేషఫణిరాజ, మల్లేశప్ప, కిషోర్, మునిస్వామి ఎన్నికయ్యారు.